జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# సమాజంలో ప్రతి ఒక్క యువతి యువకులు హెచ్ఐవి పట్ల అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి అప్పయ్య**






**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ హైమావతి ఆదేశాల మేరకు గురువారం హనుమకొండ జిల్లా డబ్బాల జంక్షన్ వద్ద మొబైల్ ఎల్ఈడి వాన్ హెచ్ఐవి, ఎస్.టి.ఐ సంపూర్ణ సురక్ష కేంద్రం సేవల గురించి ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖధికారి డా. ఏ. అప్పయ్య సందర్శించి ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్క యువతి యువకులు హెచ్ఐవి పట్ల అవగాహన కలిగి ఆరోగ్యావంతమైన భవిష్యత్ ను కలిగి ఉండాలని పేర్కొన్నారు. హైరిస్క్ లో ఉన్నవారికి అవగాహన కలిగించడంతో పాటు టెస్టింగ్ కూడా చేయాలన్నారు. ప్రజలు ఎక్కువగా గుమ్మి కూడ్డి కూడలిలో ఈ మొబైల్ వాహనం ద్వారా అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. హెచ్ఐవితో బాధపడుతున్నటువంటి వారి పట్ల ఎలాంటి వివక్ష చూపించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఇంటిగ్రాటెడ్ హెల్త్ క్యాంపును ఎ.డి. ఎమ్.హెచ్.ఒ డా. మదన్మోహన్ రావు పర్యవేక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోచమ్మ కుంట పీ.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డా. దీప్తి, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ స్వప్న మాధురి, జిల్లా మాస్ మీడియా అధికారి వి.అశోక్ రెడి, హెచ్ఈఒ శ్రీనివాస్, రుద్రమదేవి మహిళమండలి, వర్ద్ ఎన్.జి.ఒస్, సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ పాషా, టీబీ యూనిట్ సిబ్బంది, ఆశ, ఎఎన్ఎమ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల చిన్నారి ప్రాణాలు తీసిన పిచ్చికుక్క

**మిస్ వరల్డ్ పోటీదారుల జాగ్రత్త కోసం తీసుకున్న చర్యలు సామాన్య ప్రజల జాగ్రత కోసం ఉండవా అంటూ నిలదీస్తున్న ప్రజలు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జై భీమ్ న్యూస్**



సుజాతనగర్ మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన బానోత్ రమేష్, స్వప్న దంపతుల కుమార్తె నిహారిక గాయత్రి (5) మే 13వ తేదీన ఇంటి ముందు ఆడుకుంటుండగా చిన్నారిపై దాడి చేసిన పిచ్చికుక్క. కొత్తగూడెంలోని ఆసుపత్రికి తరలించగా వ్యాక్సిన్ చేసి పంపిన వైద్యులు. ఈ నెల 25వ తేదీన చిన్నారి వింతగా ప్రవర్తించడం, నోటినుండి నురుగు రావడంతో ఖమ్మంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించిన తల్లిదండ్రులు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ లోని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందిన చిన్నారి.

# పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన క్రైమ్స్ ఏసిపి




**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్ విభాగం నూతన ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన సదయ్య గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషన్ మాట్లాడుతూ చోరీల నివారణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని సీపీ సూచించారు.

# క్రీడలకు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ప్రోత్సాహం






**తెలంగాణ రోయింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఏపి మిథున్ రెడ్డి**
**హైదరాబాద్ హుస్సేన్ సాగర్ లేక్ లో ప్రారంభమైన నేషనల్ రోయింగ్ పోటీలు**
**మంత్రి కొండా సురేఖ, ఢిల్లీ అధికార ప్రతినిధి (క్రీడల సలహాదారు) తెలంగాణ రాష్ట ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఏపి జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి హాజరు**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

క్రీడలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎనలేని ప్రోత్సాహం అందిస్తున్నారని తెలంగాణ రోయింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఏపి మిథున్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లో 26వ సబ్ జూనియర్ జాతీయ రోయింగ్ ఛాంపియన్షిప్ పోటీలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమానికి అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ మరియు ఢిల్లీ అధికార ప్రతినిధి (క్రీడల సలహాదారు) తెలంగాణ రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఏపి జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, తెలంగాణ రోయింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఏపి మిథున్ రెడ్డి, వీసీయండి సోనిబాల దేవి, వైస్ ప్రెసిడెంట్, ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ రాజీలక్ష్మి సింగ్, అసోసియేషన్ సభ్యులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయ పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యం క్రీడల పట్ల సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ప్రోత్సాహం అందిస్తుందని పేర్కొన్నారు, అండర్ 13,అండర్ 15 బాయ్స్ అండ్ గర్ల్స్ విభాగాల్లో పోటీలలో 25 రాష్ట్రాలకు చెందిన 350 మంది రోయర్లు పాల్గొన్నటు అధ్యక్షులు రెడ్డి తెలిపారు.

# కృషి విజ్ఞాన కేంద్రంలో విక్షిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం






**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా వ్యవసాయ శాఖ సహకారంతో విక్షిత్ కృషి సంకల్ప అభియాన్ 15 రోజుల కార్యక్రమం ప్రారంభించబడినది. వరంగల్ జిల్లా, గీసుకొండ మండల్ లోని మొగిలిచర్ల, పోతురాజు పల్లి, చంద్రయ్య పల్లి, మణికొండ, కొమ్మాల, విశ్వనాథపురం గ్రామాల్లో రైతులకు వాన కాలంలో చేపట్టదగ్గ వ్యవసాయ, అనుబంధ రంగాలలో చెయ్యావలసిన కార్యక్రమాల గురించి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, ఇండియన్ ఇన్స్టిట్యూట్ మిల్లెట్స్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆయిల్ సీడ్ రీసెర్చ్ నుండి వచ్చిన కేంద్రీయ శాస్త్రవేత్తలు, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తీర్ణ అధికారి, పశుసంవర్ధక అధికారి వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు మరియు కేంద్ర శాస్త్రవేత్తలు వ్యవసాయంలోని నూతన విత్తన వంగడాలు గురించి, వ్యవసాయ నూతన సాంకే కితను, ఎరువులు, నీటి యాజమాన్యం గురించి వ్యవసాయంలో కృత్రిమ మెదస్సు గురించి తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారులు, అనుబంధ వ్యవసాయ అధికారులు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలైనా పిఎం కిసాన్, సాయిల్ హెల్త్ కార్డు, రైతు బీమా, పిఎం ఎఫ్ బి వై, ఈ ఎన్ఎమ్ వీటి గురించి అధికారులు తెలియజేశారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో పంటలు పండిస్తే మనుషులకు మేలు చేకూరుతుంది, నేలలో సారం పెరుగుతుంది. వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి పరిశ్రమ, కోళ్లపెంకం మరియు గొర్రెల పెంపకం సమీకృత వ్యవసాయ పద్ధతులో పెంచింట్లయితే రైతులకు ఏడాది పొడవునా ఆదాయం లభిస్తుంది అని సూచించినారు. ఈ కార్యక్రమంలో చివరిగా రైతులు వాళ్ళ అభిప్రాయాలను, సలహాలను, సాంప్రదాయ పద్ధతుల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన శాస్త్రవేత్తలు సౌమ్య, రాజు, గణేశ్, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి శాస్త్రవేత్త లు కన్నబాబు, రత్నకుమార్, రమేష్, సురేష్ మరియు స్థానిక వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ వారి సిబ్బంది, 400 రైతులు పాల్గొన్నారు.

# వల్లభనేని వంశీకి ఊరట

**విజయవాడ,మే29(జై భీమ్ న్యూస్):**

వల్లభనేని వంశీకి ఏపీ హైకోర్టులో ఊరట దక్కింది. తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతున్న వంశీని విజయవాడ ఆయుష్ ఆసుపత్రిలో చేర్చాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. మధ్యంతర బెయిల్ ఇవ్వాలని దాఖలు చేసిన అనుబంధ పిటిషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేసింది. శుక్రవారం వంశీని విజయవాడలోని ఆయుష్ ఆసుపత్రిలో జాయిన్ చేయనున్నారు. నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసులో బెయిల్ ఇవ్వాలని వల్లభనేని వంశీ దాఖలు చేసిన పిటిషన్ పై వచ్చే గురువారం హైకోర్టు విచారణ చేస్తామని వాయిదా వేసింది. పూర్తి వివరాలు సమర్పించాలని పోలీసులకి ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# జులై 7న కాకతీయ విశ్వవిద్యాలయ 23వ స్నాతకోత్సవం

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ 23వ స్నాతకోత్సవం జూలై 7 సోమవారం జరుగుతుంది అని, జనవరి 1, 2020 నుంచి మే 31, 2025 మధ్య పిహెచ్.డి అవార్డు అయిన అభ్యర్థులకు 23 వ స్నాతకోత్సవంలో తమ డిగ్రీ సర్టిఫికేట్ లు పొందటానికి జూన్ 16, 2025 గడువు తేది లోపు రూపాయలు 1000/- చెల్లించి ఆన్లైన్ లో %ఘఘ.ఎబశీఅశ్రీఱఅవ.ఛిశీ.ఱఅ% పేర్లు, నమోదు చేసుకోవాలి అని, మరియు గత స్నాతకోత్సవం సందర్భంగ జనవరి 1, 2020 నుంచి ఆగష్టు 17, 2022 ఆన్లైన్‌లో ఫీజు చెల్లించి నమోదు చేసుకున్న అభ్యర్థులు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించనవసరం లేదు కానీ, వారు కట్టిన ఫీజు రసీదు, పిహెచ్.డి అవార్డు అయిన ప్రెస్ నోట్ మాత్రం www.kuonline.co.in అప్ లోడ్ చేయాలనీ అని తెలియ చేస్తూ విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవాలాందించాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**





జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వరంగల్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతన జిల్లాలోని పల్లెదవ ఖానా డాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలు పనిచేస్తున్న ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వము నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా సమయపాలన పాటించి విధులను సక్రమంగా నిర్వహించాలని, సమయభావము పాటించని సిబ్బంది పైన సీసీఎల్ ప్రకారం చర్యలు తీసుకొని పై అధికారులకు తెలియజేస్తామని హెచ్చరించినారు. డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి ఇండికేటర్ ను అప్డేట్ చేయాలని మాతా శిశు సంరక్షణలో వ్యాధి నిరోధక టీకాలను అందరికీ అందించాలని అన్నారు. డాక్టర్ అర్చన మాట్లాడుతూ మాతాశిశు సంరక్షణకు ప్రతి గర్భిణీ ని నమోదు చేసి వారికి అందించవలసిన సేవలు సమయపాలనతో అందించాలని, ప్రభుత్వ హాస్పిటల్లో ప్రసవాలు జరిగేటట్లు చూడాలని కోరారు. డాక్టర్ ఆచార్య మాట్లాడుతూ ఇన్సెంటిఫైడ్ టీబి క్యాంపియన్ జరుగుతున్నది. ఇందుకోసం ముందుగా అన్ని గ్రామాలలో 60 సంవత్సరాలు పైబడిన వారు డయాబెటిస్ వ్యాధిగ్రస్తులు, పొగ తాగే వారు ,మద్యం సేవించేవారు, గత ఐదు సంవత్సరాల టీబి వ్యాధిగ్రస్తులను మరియు వారి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి వారికీ టీబి పరీక్షలు నిర్వహించాలని టిబి పాజిటివ్ ఉన్నవారికి వెంటనే ట్రీట్మెంట్ మొదలు పెట్టాలని కోరినారు. జిల్లా ఎయిడ్స్ మేనేజర్ స్వప్న మాదిరి మాట్లాడుతూ తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ డైరెక్టర్ హైమావతి ఆదేశాల మేరకు నేడు వరంగల్ జిల్లాలో మొబైల్ ఎల్ఈడి వ్యాన్ ద్వారా హెచ్ఐవి, ఎస్టిఐ సంపూర్ణ సమరక్షణ కేంద్రాల ప్రదర్శన నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల డాక్టర్లు అందరూ ప్రతి గర్భవతికి పరీక్షలు చేసి మొదటి మూడు నెలలలోనే వారికి హెచ్ఐవి ఉన్నది లేనిది నోటిపై చేయాలని, ఎవరైనా పాజిటివ్ వచ్చినట్లయితే వారికి తగిన చికిత్సలు అందించడము జరుగుతున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి సాంబశివరావు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ ప్రకాష్ డిఐఓ వరంగల్, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ ఆచార్య, డాక్టర్ అర్చన, జిల్లాలోని అన్ని పల్లెదావకాన డాక్టర్లు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్,ఎయిడ్స్ మేనేజర్ స్వప్న మాదిరి, డిఎండీఒ కమలాకర్, హెచ్ఈఓ శ్రీనివాస్, సంపూర్ణ సంరక్షణ కేంద్ర సిబ్బంది, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

